క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి


మాట్లాడుతున్న మదన్‌లాల్

కారేపల్లి: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ వెల్లడించారు. కారేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. గడిచిన తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వాన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ఇక్కడ మాదిరి సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలోనూ లేవని తెలిపారు. ఈమేరకు వచ్చే ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ వాంకుడోతు జగన్, ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్, రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేష్, బానోతు కుమార్, ఉన్నం వీరేందర్, అడపా పుల్లారావు, జడల వెంకటేశ్వర్లు, మూడ్ జ్యోతి, జడల వసంత తదితరులు పాల్గొన్నారు.

అమృత కలశ్ యాత్ర


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, స్థానికులు

కొణిజర్ల: నెహ్రూ యువక కేంద్రం ఖమ్మం ఆధ్వర్యంలో వైరా, రఘునాథపాలెం బ్లాక్ లెవల్ అమృత కలశ్ యాత్ర మండలంలోని పల్లిపాడులో సోమవారం సాయంత్రం నిర్వహించారు. జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు కమరతపు భానుచందర్ సహకారంతో పల్లిపాడులో మేరీ మిట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా అమృత కలశ్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డు ఆర్మీ జవాన్ మురళిని ఘనంగా సత్కరించారు. ప్రోగ్రాం అధికారి భాను చందర్, వలంటీర్ అశోక్, తాటిపల్లి సుధీర్, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

25 నుంచి భక్తులకు అన్నదానం

మధిర: మధిర పట్టణంలోని శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో ఈనెల 25 నుంచి డిసెంబర్ 27 వరకు అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేస్తున్నట్టు ఆలయ కమిటీ ధర్మకర్తలు చలువాది ధర్మారావు, శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాలధారులు అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు.

బియ్యం వితరణ

పెనుబల్లి : సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు మంగళవారం బియ్యం వితరణగా అందజేశారు. మండల పరిధిలోని నాయకులగూడెం గ్రామానికి చెందిన మహిళలకు ట్రస్ట్ నిర్వాహకులు, సనాతన ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ కొనకొళ్ల సుధారాణి ఇచ్చిన వితరణతో నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం అందజేశారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంగళవారం సర్పంచ్ భట్టా పెద్ద భద్రయ్య ప్రారంభించారు. రైతు బంధు గ్రామ కన్వీనర్ బండి గోపాలకృష్ణ, ఉపసర్పంచ్ మన్నెం సత్యనందం, ఎంపీటీసీ అల్లిక కాటం రాజు తదితరులు పాల్గొన్నారు.

నివాళి

బోనకల్: మండలంలోని పెద్దమీరువల్లి గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు, మాజీ సర్పంచ్ పేరుబత్తిని నాగేశ్వరావు(62) మంగళవారం మృతిచెందగా మంగళవారం ఆయన మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సర్పంచ్ ఆళ్ల పుల్లమ్మ, ఎంపీటీసీ కర్లకుంట దేవమణి ఉన్నారు.

చింతకాని బ్రాంచే కానీ.. నాగులవంచలో..!

డీసీసీబీ బ్రాంచ్‌ను మండల కేంద్రానికి మార్చాలని రైతుల వినతి

- సేవలు పొందడంలో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన
- అయినా పట్టించుకోని అధికారులు



చింతకాని మండలం నాగులవంచలో ఏర్పాటుచేసిన డీసీసీబీ బ్రాంచ్

చింతకాని: చింతకాని మండల కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్(డీసీసీబీ) చింతకాని బ్రాంచ్‌ను నాగులవంచలో ఏర్పాటు చేయటంతో సేవలు పొందేందుకు రైతులు ఇబ్బంది గురవుతున్నారు. చింతకానిలో అనువైన భవనం లేదంటూ తాత్కాలికంగా నాగులవంచలో 2017 సెప్టెంబర్ 25న బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. మండలంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు చింతకాని, నాగులవంచ గ్రామాల్లో ఉన్నాయి. చింతకాని సొసైటీలో మండలంలోని 18 గ్రామాలకు చెందిన 2,800 మంది, నాగులవంచ సొసైటీలో 8 గ్రామాలకు చెందిన 1,159 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఈ రెండు సొసైటీల పరిధిలోని రైతుల కోసం డీసీసీబీ చింతకాని బ్రాంచ్‌ను ఏర్పాటు చేసినా మండలానికి చివరన ఉన్న నాగులవంచలో ఏర్పాటు చేయటంతో 18 గ్రామాల రైతులు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఆతర్వాత కాలంలో భవనాన్ని చింతకాని సొసైటీ ఆవరణలోనే నిర్మించి, బ్రాంచ్‌ను మార్చాలని అధికారులను పలువురు కోరినా పట్టించుకోవటం లేదని చెబుతున్నారు.

రూ.22 కోట్ల పంట రుణాలు

డీసీసీబీ చింతకాని బ్రాంచ్‌లో 2,900 సాధారణ పొదుపు ఖాతాలు, 1,020 మంది రైతుల ఖాతాలు ఉన్నాయి. చింతకాని, నాగులవంచ సొసైటీ పరిధిలో ఉన్న రైతులతో పాటు బ్యాంక్ ద్వారా రైతులకు నేరుగా మొత్తం రూ.22 కోట్లు పంట రుణాలను అందించారు. పంట రుణాలే కాకుండా మార్టిగేజ్ రుణాలు రూ. 18 కోట్లు, విద్యా రుణాలు రూ.6 కోట్లు ఇచ్చారు. అంతేకాకుండా డిపాజిట్లు రూ.12 కోట్లు, రైతుల రుణమాఫీ నగదు రూ.11 కోట్లు జమ అయినట్లు బ్యాంక్ సిబ్బంది చెబుతున్నారు. రైతుల పంట ఉత్పత్తులను మార్క్‌ఫెడ్ ద్వారా సొసైటీలు కొనుగోలు చేస్తుండగా, డబ్బు కొందరు రైతులకు డీసీసీబీ బ్రాంచ్‌లో జమ అవుతాయి. దీంతో డబ్బు తీసుకునేందుకు మండలానికి చివరన ఉన్న నాగులవంచ వెళ్లిరావాలంటే ఒకరోజు పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ పరిధిలోని ప్రతీ నిర్వహణ బ్యాంక్ ద్వారా జరుగుతుండటంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాగులవంచలో ఏర్పాటు చేసిన డీసీసీబీ చింతకాని బ్రాంచ్‌ను మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

నూతన భవనాన్ని నిర్మించాం



సొసైటీ ఆవరణలో రూ.24 లక్షలతో బ్యాంకు కోసం భవనాన్ని నిర్మించాం. నాగులవంచ నుంచి బ్రాంచ్‌ను చింతకానికి మార్చాలని జిల్లా అధికారులు, డీసీసీబీ పాలకవర్గానికి పలుమార్లు విన్నవించాం. రైతులకు మేలు జరిగేలా ఇకనైనా బ్రాంచ్‌ను మార్చాలి.

– కొండపల్లి శేఖర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్

చింతకానికి మారిస్తే మెరుగ్గా సేవలు



డీసీసీబీ బ్రాంచ్‌ను చింతకానికి మారిస్తే రైతులకు ఇంకా మెరుగైన సేవల్ని అందించడం వీలవుతుంది. మండల కేంద్రంలో భవనం కూడా అనుకూలంగా ఉంది. నాగులవంచలో బ్రాంచ్ ఉండడంతో 18 గ్రామాల రైతులు ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు.

– మారగాని శ్రీనివాసరావు, సొసైటీ సీఈఓ

బ్రాంచ్‌ను మార్చాలి



నాగులవంచ నుంచి చింతకానికి డీసీసీబీ బ్రాంచ్‌ను మార్చాలి. లేకపోతే పంట రుణాలు, పంట ఉత్పత్తుల విక్రయం ద్వారా బ్యాంక్‌లో జమ అయ్యే డబ్బు తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్నాం. ఈ విషయంలో ఉన్నతాధికారులు ఆలోచన చేయాలి.

– కంచం కోటేశ్వరరావు, రైతు, మత్కేపల్లి

వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే..


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి: మూడోసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి కావటం ఖాయమని.. వచ్చేది ముమ్మాటికి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సత్తుపల్లి మండలం రామానగరం నుంచి బీఆర్ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ కుటుంబానికి లబ్ధి జరిగిందని, వచ్చే ఐదేళ్లల్లో మరింత సంక్షేమ పథకాలు అందించేలా మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ రూపొందించారన్నారు. దసరా పండుగను ప్రజల మధ్యలో జరుపుకొని పార్టీ మేనిఫెస్టోను అందరికి అందించేలా పార్టీ శ్రేణులు పని చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని లక్ష కుటుంబాలను వ్యక్తిగతంగా కలిసి పార్టీ మేనిఫెస్టోను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల కళావతి, ఎంపీపీ దొడ్డా హైమావతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ కె.రామారావు, యాగంటి శ్రీనివాసరావు, మోటపోతుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైరా స్థానం కాంగ్రెస్‌దే..

- ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి


మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వైరా: పొత్తుల్లో భాగంగా వైరా సీటు కాంగ్రెస్‌కు రాదని కొందరు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని, వైరా స్థానం కచ్చితంగా కాంగ్రెస్ నేత విజయబాయికే దక్కుతుందని కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని సిరిపురంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను కాదని రెండుసార్లు కేసీఆర్‌కు అధికారం అప్పగిస్తే ధనిక రాష్ట్రాన్ని కాస్తా అప్పుల రాష్ట్రంగా మార్చారని, ఈసారి కూడా మాయమాటలు చెబుతున్నా బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. కర్ణాటక మాదిరి ఇక్కడ కూడా అధికారంలోకి రాగానే అన్ని హామీలు అమలుచేస్తామని, వైరా కాంగ్రెస్ అభ్యర్థి విజయబాయిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో విజయాబాయితో పాటు వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు బొర్రా రాజశేఖర్, మచ్చా వెంకటేశ్వరరావు, మట్టూరి నాగేశ్వరరావు నాయకులు తదితరులున్నారు.

అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మిస్తాం


ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

సత్తుపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కొన్ని లక్షల ఇళ్లకు నిధులు మంజూరు చేసినా సత్తుపల్లి నియోజకవర్గంలో 1,500 ఇళ్లు కూడా పేదవారికి ఇవ్వలేదని, బీజేపీ ప్రభుత్వం వస్తే అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మిస్తామని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. సోమవారం కల్లూరు మండలంలోని ముగ్గు వెంకటాపురం గ్రామాలలో గడప గడపకు కమలం గుర్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు, ఫించెన్‌లు, ఆయుస్మాన్ భారత్, చేతి వృత్తుల వారికి విశ్వకర్మ యువజన పథకం తదితర పథకాల ద్వారా ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తుమ్మలపుడి పుల్లారావు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బీమరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు నరసింహారావు, జొన్నలగడ్డ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు

సోమ, మంగళవారాల్లో విజయదశమి, దసరా వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయుధ, శమీ పూజలు చేశారు. జమ్మిచెట్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహిస్తున్న సీఐ మోహన్‌బాబు


తల్లాడ: శమీ పూజలో భక్తులు


చింతకాని: మత్కేపల్లిలో శ్రీ సీతారామచంద్రస్వామి ఊరేగింపులో భక్తులు

ఆలయ వార్షికోత్సవం

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని బుగ్గపాడు శ్రీకనకదుర్గాదేవి ఆలయం 38వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరవ్వగా ఆలయ నిర్వాహకులు యార్లగడ్డ దయానంద్, సత్యవతి దంపతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 10వేల మందికి అన్నదానం నిర్వహించారు.

అభివృద్ధిని గుర్తించి గెలిపించండి


సత్తుపల్లిటౌన్: ప్రచారం చేస్తున్న నాయకులు


సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లిలో..

సత్తుపల్లిటౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చేపడుతున్న అభివృద్ధిని గుర్తించి ఎన్నికల్లో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో ఇంటింటికి బీఆర్ఎస్ మేనిఫెస్టో పంచుతూ ప్రచారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు ఎస్‌కె రఫీ, కో–ఆప్షన్ సభ్యురాలు రూత్‌క్రిష్టియాన, పంతంగి సాంబశివరావు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను ఇంటింటికి పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని చేపడుతున్నారు. సర్పంచ్ కంచర్ల రమాదేవి, ఉపసర్పంచ్ పెద్దిరాజులు ఓటర్లను కలుసుకొని బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కంచర్ల నాగయ్య, నాగార్జున వెంకటాచారి, పరిమి వెంకటేశ్వరరావు, కొప్పుల రమేష్, కొత్తపల్లి నర్సింహారావు, చిన్నస్వామి, రామకృష్ణ పాల్గొన్నారు.

సత్తుపల్లి: సండ్ర వెంకట వీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నాయకులు ప్రచారం చేపట్టారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలెపు రామరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరావు, డాక్టర్ లక్కినేని రఘు, యూత్ అధ్యక్షుడు రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఎండి.ఇస్మాయిల్, సర్పంచ్‌లు గొల్ల మండల ప్రసాద్, రావి సూర్యనారాయణ, నాయకులు మేకల కృష్ణ, వల్లభనేని రవి, కమ్లి, అర్లప్ప తదితరులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాలు..


కారేపల్లి: యాగం వద్ద పూజలు..


చింతకాని: శ్రీ మహిషాసుర మర్ధిని అవతారంలో అమ్మవారు


మధిరరూరల్: అన్నదానం ప్రారంభిస్తున్న డాక్టర్ కోట రాంబాబు


కొణిజర్లలో..


ఏన్కూరు: అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై రవి


కల్లూరు మండలం వాచ్యానాయక్ తండాలో..


పెనుబల్లి : బాలుస్వామి ఆశ్రమంలో..


తల్లాడ: శోభాయాత్రలో కళాకారులు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో దసరా దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం బీఆర్ఎస్ వైరా నియోజకవర్గ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కారేపల్లి: దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కారేపల్లి మెయిన్‌రోడ్డులో ఉత్సవ కమిటీ సభ్యులు పిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం చండీ యాగాన్ని వేదపండితులు నాగసాయిశర్మ నిర్వహించారు. వైరా బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌లు చండీ యాగాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. ఎనికె రవి, మారబోయిన రామచంద్రయ్య, మాలోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండలంలో తొమ్మిదో రోజు అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని, శ్రీ రాజరాజేశ్వరీ దేవి అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

కొణిజర్ల: పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి ఉత్సవ మండపాలలో అమ్మవారు రాజ రాజేశ్వరీ అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. ఆలయాల్లో సాయంత్రం శమీ పూజ నిర్వహించారు.

ఏన్కూరు: మండల పరిధిలోని తూతకలింగన్నపేట రామాలయం, ఏన్కూరు రామాలయంలో కొలువుదీరిన కనకదుర్గమ్మ సన్నిధిలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై బాదావత్ రవి ప్రారంభించారు. నిమజ్జన వేడుకలు ప్రశాతంగా నిర్వహించుకోవాలన్నారు.

పెనుబల్లి : మండల పరిధిలోని వియంబంజర్ బాలుస్వామి ఆశ్రమంలో భక్తులు దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

సత్తుపల్లి: కల్లూరు మండలంలోని వాచ్యానాయక్ తాండలో దసర శరన్నవమి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మట్టా రాగమయి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయకులు ఎనుముల రాము, పరిమిభరత్, ఏనుగు సత్యంబాబు, శివ నాయక్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా శోభాయాత్ర..

తల్లాడ: దేవీశర్నవరాత్రోత్సవాల ముగింపు వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కోట మైసమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి శోభయాత్ర నిర్వహించారు. కొత్తగూడెం రోడ్డులో ఉన్న కనకదుర్గమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు వస్తం రంగారావు(గురుస్వామి) ఆధ్వర్యంలో వైభవంగా శోభయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు..

బతుకమ్మ సంబురాలు సోమ, మంగళవారాల్లో వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ఒక దగ్గర ఉంచి కోలాటాలతో ఆడిపాడి సందడి చేశారు. – సాక్షి నెట్‌వర్క్


ఎర్రుపాలెం: తక్కెళ్లపాడులో శివలింగాకృతి బతుకమ్మ..


వైరారూరల్: బతుకమ్మలతో..


బతుకమ్మతో చిన్నారులు..


తల్లాడ: గొల్లగూడెంలో..


సత్తుపల్లిటౌన్: బైపాస్‌రోడ్డులో..


వైరా: బ్రాహ్మణపల్లిలో..

రూ.36వేలు పలికిన అమ్మవారి లడ్డూ..


లడ్డూ దక్కించుకున్న మహిళలు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి వాసవీక్లబ్ గ్రేటర్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పూజలందుకున్న అమ్మవారి లడ్డూను పట్టణానికి చెందిన గుండు రేణుక, నాగబండి అరుంధతి మిత్రబృందం కలిసి రూ.36,716లకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు రతికంటి సత్యనారాయణ, నాగుబండి భాస్కర్‌రావు, వనమా నగేష్, కోరుకొండ రోజ, కొనకళ్ల శారద, పర్సా రాధ తదితరులు పాల్గొన్నారు.